క్లుప్తంగా

చిలకమర్తికి ఘన నివాళి



చిలకమర్తి విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న సమితి సభ్యులు

సీటీఆర్ఐ: అనేక రచనలతో కళాప్రపూర్ణుడైన చిలకమర్తి లక్ష్మీనరసింహం ధన్యజీవి అని ఆంధ్ర కేసరి యువజన సమితి పూర్వ అధ్యక్షుడు, చిలకమర్తి మనవడు పెరుమాళ్ల రఘునాథ్ అన్నారు. చిలకమర్తి లక్ష్మీనరసింహం జయంతి సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధుల పార్కులోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు న్యాపతి సుబ్బారావు పంతులు మనవడు న్యాపతి సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ చిలకమర్తికి స్వాతంత్ర సమరోద్యమంలో నిమ్నజాతుల వారికి పాఠశాలలు నిర్వహించిన ఘనత ఉందన్నారు. ఆంధ్ర కేసరి యువజన సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమితి పూర్వాధ్యక్షుడు దేశిరెడ్డి బలరామ నాయుడు, నిర్వాహకుడు రఘుపాత్రుని సాయిబాబా, సభ్యుడు దూర్వాసుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

పెదపూడి: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ అని రజక చైతన్య సంఘం నియోజక వర్గ చైర్మన్ మురమళ్ల వెంకట రమణ అన్నారు. మండలంలోని గండ్రేడు గ్రామంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ముందుగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, పెన్సిళ్లు, స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ అల్లం వీడీ మెంటారావు, సర్పంచ్ కుడిపూడి మాధవీలత, ఉప సర్పంచ్ కర్రి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆధార్ మార్పులకు పాట్లు

సీతానగరం: ఆధార్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, వాటిని గ్రామాల్లో ఒకటి, రెండు రోజులకు మించి నిర్వహించడం లేదు. మండలంలోని బొబ్బిల్లంకలో రెండు రోజులు, మిర్తిపాడులో ఒక రోజు నిర్వహించగా, శుక్రవారం ముగ్గళ్ల సచివాలయంలో జరిగింది. ఆధార్ కార్డులో మార్పులకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివెళ్లడంతో విపరీతమైన రద్దీ ఏర్పడింది. అలాగే కేంద్రం వద్ద కనీస వసతులు కల్పించలేదు. తాగునీటితో పాటు వృద్ధులు కూర్చునేందుకు ఏర్పాట్లు చేయలేదు. కాగా.. శనివారం కూడా ఆధార్ కేంద్రాన్ని కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

కొత్త రుణాలు అందించేందుకు ప్రణాళిక

కోరుకొండ: రైతులకు రూ.10 కోట్ల కొత్త రుణాలు అందించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్టు కోరుకొండ పీఏసీఎస్ చైర్ పర్సన్ బత్తుల గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం కోరుకొండ సొసైటీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. దీనికి అధ్యక్షత వహించిన గోపాలకృష్ణ మాట్లాడుతూ 2,800 మంది సభ్యులున్న సొసైటీలో వచ్చే రబీ సీజన్‌కు విత్తనాలు, ఎరువులను సంతృప్తిగా అందజేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. సీఈఓ ఆకుల వెంకట రమణ మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని పది గ్రామాల్లో 1,500 హెక్టార్ల విస్తీర్ణంలో వరి సాగవుతోందన్నారు. సమావేశంలో మాజీ సీఈవో సుధాకర్ వర్మ, ఉద్యోగులు, వీరయ్య దొర, రైతులు పాల్గొన్నారు.

క్రీడల వేదిక

- క్రీడామహేంద్రిగా నగరం
- వివిధ పోటీలకు ఆతిథ్యం
- ఉత్సాహంగా సీనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ పోటీలు

ప్రకాశం నగర్: జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం క్రీడా రాజధానిగా మారుతోంది. జిల్లా, ఉమ్మడి జిల్లా స్థాయితో పాటు జాతీయ స్థాయి క్రీడలకు కూడా ఆతిథ్యమిస్తోంది. ముఖ్యంగా పలు రకాల పోటీలను నగరంలో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఈ నెల 21 నుంచి ప్రారంభమైన ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఉత్సాహంగా జరుగుతోంది. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సంయుక్త నిర్వహణలో జరుగుతున్న ఈ పోటీలకు పలు రాష్ట్రాలకు చెందిన సుమారు 1300 మంది క్రీడాకారులు మెన్ అండ్ వుమెన్ విభాగంలో తలపడుతున్నారు.

పారదర్శకంగా

ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఎక్కడా ఎటువంటి అవకతవకలకు చోటు లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. రెండు వేదికలపై ఈ పోటీలు జరుగుతున్నాయి. మెన్, వుమెన్ విభాగాల్లో తలపడిన జట్లు ఈ నెల 28న ఫైనల్స్ ఆడతాయి. అదే రోజే బహుమతులు ప్రదానం చేస్తాం.
– కొత్తపల్లి బాలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ



బ్యాడ్మింటన్ పోటీలో తలపడుతున్న క్రీడాకారుడు

ఇదే తొలిసారి

దేశంలోనే అతి పెద్ద సీనియర్ ర్యాంకింగ్ పోటీలు రాజమహేంద్రవరంలో నిర్వహించడం ఇదే తొలిసారి అని నిర్వాహకులు తెలిపారు. బొప్పన స్పోర్ట్స్ కాంప్లెక్స్, సిటీ బ్యాడ్మింటన్ కోర్టులో రెండు వేదికలపై వీటిని నిర్వహిస్తున్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకూ క్వాలీఫైడ్ రౌండ్లు జరిగాయి. 25న కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎస్పీ నరసింహ కిశోర్ జ్యోతి వెలిగించి ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే మ్యాచ్‌ల అనంతరం ఈ నెల 28న విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు.

గతేడాది సౌత్ జోన్ పోటీలు

గత ఏడాది 78వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ పోటీలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో ఇప్పుడు ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయి ఊషు, టేబుల్ టెన్నిస్ పోటీలను రాజమహేంద్రవరంలో జరిపామన్నారు.

ప్రాచీన భారత జ్ఞాన పునరుజ్జీవనంపై సదస్సు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ తిరుపాణ్యం తదితరులు

సీటీఆర్ఐ: ప్రాచీన భారత జ్ఞాన పునరుజ్జీవనం – నేటి ప్రపంచ సమస్యల పరిష్కారానికి ఒక దిక్సూచి అనే అంశంపై ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అక్టోబర్ 14, 15 తేదీలో అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ పోస్టర్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ బీవీ తిరుపాణ్యం తదితరులు శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిస్టరీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ప్రాచీన జ్ఞానం, సమకాలీన పరిశోధనల మధ్య ఉండే అంతరాన్ని తొలగించడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. శాస్త్రవేత్తలు, పండితులు, పరిశోధకులను ఒక వేదికపై చేర్చి, ప్రాచీన విజ్ఞానంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా ఈ కింది అంశాలపై గోష్ఠి పత్రాలు సమర్పించాలని పరిశోధకులకు ఆహ్వానించారు. ప్రాచీన కళ సంస్కృతి, సంగీతం, నృత్యం, వాస్తు శిల్పశాస్త్రం, ప్రాచీన చేతి పనులు, క్రీడలు మొదలైన అంశాలపై నిష్ణాతులను ఆహ్వానిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై స్వర్ణ శ్రీ, సూపరింటెండెంట్ బీహెచ్‌వీవీ మూర్తి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ ధర్మ ప్రకాష్, జవాన్లు

రాజమహేంద్రవరం రూరల్: పరిసర ప్రాంతాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీఆర్‌పీఎఫ్ 42 బెటాలియన్ కమాండెంట్ ధర్మ ప్రకాష్ పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదేశాల మేరకు శుక్రవారం స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లాలా చెరువు నుంచి బెస్ట్ ప్రైస్ వరకూ జాతీయ రహదారి పరిసరాలను ప్రజలతో కలిసి శుభ్రం చేశారు. కార్యక్రమంలో సెకండ్ ఇన్ కమాండ్ మహేందర్ హెగ్డే, సెకండ్ ఇన్ కమాండ్ దీప, డిప్యూటీ కమాండెంట్ దినేష్ కుమార్ శర్మ, ఇన్‌స్పెక్టర్ శశి కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న, జవాన్లు పాల్గొన్నారు.

పంచాయతీ పాలకమండలి అభిప్రాయ సేకరణ

సీతానగరం: పురుషోత్తపట్నం పంచాయతీ నుంచి రామచంద్రపురం గ్రామాన్ని వేరు చేయడంపై పంచాయతీ పాలక మండలి సభ్యులతో పంచాయతీ కార్యదర్శి షేక్ మద్దార్ బీబీ శుక్రవారం సమావేశం నిర్వహించి అభిప్రాయ సేకరణ చేశారు. పురుషోత్తపట్నం, రామచంద్రపురం ఒకే పంచాయతీగా ఉంటున్నాయని, దీంతో రామచంద్రపురాన్ని వేరు చేయాలని కలెక్టర్‌కు గతంలో కొందరు అర్జీ అందించారు. దీంతో కలెక్టర్ ఆదేశాలు, డీపీఓ శాంతమణి సూచనల మేరకు పంచాయతీ కార్యదర్శి బీబీ ఈ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చల్లమళ్ల వెంకటలక్ష్మి, ఎంపీటీసీ ఊసే ఏసమ్మ, సర్పంచ్ సరిపల్లి అనురాధ, 12 మంది వార్డు మెంబర్లు పాల్గొన్నారు. ఎప్పటిలాగే పురుషోత్తపట్నం, రామచంద్రపురం గ్రామాలను ఒకే పంచాయతీగా ఉంచాలని తొమ్మిది మంది వార్డు మెంబర్లు, సర్పంచ్‌లు ఆమోదించగా, విడదీయాలంటూ ముగ్గురు వార్డు మెంబర్లు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. పంచాయతీ పాలక మండల అభిప్రాయ సేరకణను డీపీఓకు అందిస్తామని మద్దార్ బీబీ తెలిపారు.

బంగారు కుటుంబాలను ఆదుకోవాలి



శిక్షణలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఆర్మ్‌స్ట్రాంగ్

రాజమహేంద్రవరం రూరల్: బంగారు కుటుంబాలను స్వచ్ఛందంగా మార్గదర్శకులు ఆదుకోవాలని ఎంపీడీఓ ఆర్మ్‌స్ట్రాంగ్ పిలుపునిచ్చారు. హుకుంపేట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పీ–4పై సచివాలయ సిబ్బందికి శుక్రవారం ఆయన అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు కుటుంబాల బాగోగులు చూసేందుకు మార్గదర్శకులతో ఎప్పటికప్పుడు సమావేశాలను ఏర్పాటు చేసేందుకు గ్రామ సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలన్నారు. డిప్యూటీ ఎంపీడీఓ డి.శ్రీనివాసరావు, యంగ్ ప్రొఫెషనల్ దేవీ లలిత, ట్రైనీ నందినీ దేవి మాట్లాడుతూ పీ–4 శిక్షణ ద్వారా సచివాలయ సిబ్బందికి ప్రజా సేవల అందజేతలో మరింత పారదర్శకత, సమర్థత పెరుగుతుందన్నారు.

చిరంజీవిపై బాలకృష్ణ వ్యాఖ్యలు దారుణం



నీలి ఆనంద్

ప్రకాశం నగర్: అసెంబ్లీలో చిరంజీవిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను జనసేన ఎమ్మెల్యేలు వారించకపోవడం దారుణమని వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీలి ఆనంద్ అన్నారు. ఏవీ అప్పారావు రోడ్డులోని విద్యార్థి విభాగం కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలకృష్ణ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు. ఆయన తీరుపై కాపు నాయకులు ఆవేదన చెందుతున్నారన్నారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను సైకో అనడాన్ని తీవ్రంగా ఖండించారు. అసలు సర్టిఫైడ్ సైకో బాలకృష్ణ అని, ఆయన అసెంబ్లీలో ఉండటం అత్యంత ప్రమాదకరమన్నారు. బాలకృష్ణ ఇంట్లో జరిగిన కాల్పుల ఘటనపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని, దానిలో ఎమ్మెల్యే బాలకృష్ణ ఏ1గా ఉన్నారన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ కేసును రాజీ చేశారని, గతాన్ని మర్చి బాలకృష్ణ ఇప్పుడు ఇష్టానుసారంగా మాట్లాడం సరికాదన్నారు. ఇటువంటి వాఖ్యలు పునరావృత్తమైతే విద్యార్థి విభాగం తరపున అడ్డుకుంటామని హెచ్చరించారు.

అంబేడ్కర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



సాత్విక్



చరణ్ తేజ



రవి తేజస్



కిశోర్

అనపర్తి: రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు అనపర్తి శివారు కొత్తూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సెంటినరీ జూనియర్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు అర్హత సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ మరపట్ల రాజు తెలిపారు. రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా ఎంపికలలో టెన్నికాయిట్‌లో సాత్విక్, సాఫ్ట్‌బాల్‌లో యు.చరణ్ తేజ, సీహెచ్ రవితేజస్, బేస్ బాల్‌లో కె.కిశోర్ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఆ విద్యార్థులకు, వ్యాయామోపాధ్యాయులను ఆయన అభినందించారు.

పంచాయతీల ఆదాయం పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్

బిక్కవోలు: గ్రామాల్లో ఉండే వనరుల సహాయంతో పంచాయతీల ఆదాయాన్ని పెంచాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్లు కృష్ణారెడ్డి, శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలాంటి ఆదాయం వనరులు గుర్తించాలో తెలియజేశారు. కార్యక్రమంలోని ఎంపీపీ తేతలి సుమ, పరిపాలనా అధికారి నాగేంద్ర ప్రసాద్, ఈవోపీఆర్డీ జాన్ మిల్లన్ పాల్గొన్నారు.

350 మందికి వైద్య పరీక్షలు

కడియం: స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జేగురుపాడు పంచాయతీ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన శిబిరంలో 350 మందికి వైద్య సేవలు అందించారు. ప్రభుత్వ వైద్యులు ఎం.మణి జ్యోత్స్న, ఎన్.జెస్సీ సుప్రియ పలు రకాల వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలతో పాటు, పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు. మానసిక వ్యాధులపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వైఎస్సార్ సీపీ కడియం అధ్యక్షుడు యాదల సతీష్ చంద్ర స్టాలిన్, ఉప సర్పంచ్ పాతూరి రాజేష్, ఎంపీటీసీలు ఆకుల సుధాకర్, నాగిరెడ్డి రామకృష్ణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేడు పీడీఎస్‌యూ ఆహ్వాన సంఘ సమావేశం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రాజమహేంద్రవరంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో శనివారం ఉదయం 10.30 గంటలకు పీడీఎస్‌యూ ఆహ్వాన సంఘ సమావేశం జరగనుంది. ఆ సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌ఎండీ రఫీ, ఎస్.కిరణ్ కుమార్ శుక్రవారం ప్రకటనలో ఈ విషయం తెలిపారు. పీడీఎస్‌యూ రాష్ట్ర 24వ మహాసభలను నవంబర్‌లో రాజమహేంద్రవరంలో జరుపుకోవాలని సంఘ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించిందన్నారు. వాటి విజయవంతం కోసం ఆహ్వాన సంఘం సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాలు, విప్లవ శ్రేణులు, మేధావులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, ప్రజాస్వామిక వాదులు, రచయిత్రులు, కవులు, కళాకారులు హాజరుకావాలన్నారు.





వృద్ధురాలు అదృశ్యం

సీతానగరం: ముగ్గళ్ల గ్రామానికి చెందిన 70 ఏళ్ల అమలదాసు మంగ కనిపించడం లేదంటూ ఆమె భర్త ఉప్పయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై డి.రామ్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఉప్పయ్య ఈ నెల 21న బయట భోజనానికి వెళ్లి మధ్యాహ్నం 1.45 గంటలకు ఇంటికి చేరుకున్నాడు. అయితే ఇంటిలో మంగ కనిపించలేదు. దీంతో బంధువుల ఇళ్లు, చుట్టుపక్కల గ్రామాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

లారీ మాయం

రాజానగరం: మండలంలోని పాలచర్లలో కాటా వద్ద పార్కు చేసిన లారీ చోరీకి గురైంది. ఈ మేరకు యజమాని మన్యం గణేశ్వరరావు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే.. గణేశ్వరరావు నాలుగు లారీలతో ట్రాన్స్‌పోర్టు ఆఫీసు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో వ్యక్తిగత పనిపై హైదరాబాద్‌కు వెళుతూ సమీపంలోనే ఉన్న ఏఎన్‌ఆర్ లారీ కాటా వద్ద ఆ నాలుగు లారీలను పార్కు చేశాడు. గురువారం హైదరాబాద్‌లో పని పూర్తి చేసుకుని శుక్రవారం ఉదయం తిరిగి వచ్చి చూస్తే ఆ నాలుగు లారీలలో ఒకటి (ఏపీ 39 డబ్ల్యూసీ7729) కనిపించలేదు. అతడి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఎస్.ప్రియకుమార్ తెలిపారు.

సినిమాలు



శ్యామల :	కిష్కింధపురి
సూర్యమినీ :	బ్యూటీ
సూర్యప్యాలెస్ :	ఓజీ
స్వామి :	ఓజీ
అనుశ్రీ :	
శివజ్యోతి :	ఓజీ
రాజా :	ఓజీ
ఊర్వశి :	ఓజీ
మేనక :	లిటిల్‌హార్ట్స్
రంభ :	మిరాయ్
అప్సర :	ఓజీ
అశోక:	కొత్తలోక,
నామవరం	
వీఎస్ మహల్ :	ఓజీ
ధవళేశ్వరం	
మురళీకృష్ణ :	ఓజీ
కడియం	
వెంకటసూర్య :	ఓజీ

మహాలక్ష్మి అలంకరణలో అమ్మవార్లు

సీటీఆర్ఐ: శరన్నవరాత్రులలో భాగంగా దేవీ చౌక్‌లో అమ్మవారిని శుక్రవారం బాలా త్రిపుర సుందరీ దేవిగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారు జాము 4 గంటల నుంచే కుంకుమ పూజలు జరుగుతున్నాయి. గోదావరి గట్టున ఉన్న ఉమామార్కండేయేశ్వరస్వామి దేవాలయంలో పార్వతీ మాతను మహాలక్ష్మిగా అలంకరించారు. గాడాలలోని మహాలక్ష్మీ సమేత వెంకటేశ్వరస్వామివారి పీఠంలో 414 కమలాలతో హారం తయారు చేసి అమ్మవారికి అలంకరించారు. సరస్వతీ పీఠంలో అమ్మవారు మహాలక్ష్మీదేవీగా దర్శనమిచ్చారు.

రాజమహేంద్రవరం రూరల్: మోరంపూడి సాయినగర్‌లోని విజయ కనక దుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా అలంకరించినట్లు ఆలయ ధర్మకర్త మేడి త్రిమూర్తులు తెలిపారు. ఉదయం నుంచి అమ్మవారికి కుంకుమపూజలు నిర్వహించారు. బాలాజీపేట సెంటర్‌లోని విజయ కనకదుర్గాదేవి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మిగా దర్శనమిచ్చారు.

కడియం: మండల కేంద్రమైన కడియంతో పాటు కడియపులంక అపర్ణా సమేత అనంతేశ్వరస్వామి ఆలయం, దుళ్ల శారదా అమ్మవారి ఆలయం, జేగురుపాడు, మాధవరాయుడుపాలెం, కడియపుసావరం, దామిరెడ్డిపల్లి, పొట్టిలంక గ్రామాల్లోని అమ్మవారి ఆలయాల వద్ద తెల్లవారుజాము నుంచే ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. కడియపులంకలోని అపర్ణాదేవి అమ్మవారు మహాలక్ష్మిగా దర్శనమిచ్చారు.

అమ్మవారికి మహా నైవేద్యం

సీటీఆర్ఐ: శ్రీదేవి నవరాత్ర మహోత్సవాల సందర్భంగా దేవీచౌక్‌లోని అమ్మవారికి ఆదిరెడ్డి కుటుంబ సభ్యులు శుక్రవారం 1008 కేజీల మహా నైవేద్యం సమర్పించారు. అలాగే 1008 మంది ముత్తయిదువులకు 1008 దుర్గాదేవి రూపులు వితరణ చేశారు.



దుళ్లలో కుంకుమ పూజలు చేస్తున్న భక్తులు



మోరంపూడిలో విజయ కనకదుర్గాదేవి



పేపరు పువ్వులతో వాసవీమాతకు అలంకరణ



మహాలక్ష్మీ సమేత వేంకటేశ్వరస్వామి పీఠంలో అమ్మవారు



మహాలక్ష్మి అలంకరణలో కడియపులంకలోని అపర్ణాదేవి



మహాలక్ష్మిగా పార్వతీమాత

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION), RAJAMAHENDRAVARAM

CREDITOR I.P.No.24 OF 2025

Between:
Vundamatla Tataji and Another ..Petitioners

AND

1. Patamsetti Basa Mani.
2. Patamsetti Aasasai Lakshmi Gowthami
3. Patamsetti Mounika.
4. Kola Naga Venkata Durga Satya Vani.
5. Thummala Venkata Rajan.
6. Patamsetti Srinivasa Rao

...Respondents

Whereas the above petitioners filed the above creditor Insolvency Petition under Sections 6 and 9 of Provincial Insolvency Act to declare that the first respondent as an insolvent and to annul the following documents viz., 1) Registered sale deed dated 05-06-2025 in respect of item-1 of the petition schedule property, 2) Registered sale deed dated 05-06-2025 in respect of item-2 of the petition schedule property, 3) Registered settlement deed dated 09-06-2025 in respect of item-3 of the petition schedule property, 4) Registered settlement deed dated 20-06-2025 in respect of item-3 of the petition Scheduel property. Registered sale deed dated 25-08-2025 in respect of item-3 of the petition schedule property. The said petition is posted to 22-10-2025 for appearance of the Respondents. If any person having any objections in this regard may appear before the above Court either personally or through any advocate and state their objections at 10-30 a.m on 22-10-2025.

Ch.Prabhakar Rao
Advocate for Petitioner
Rajamahendravaram
Rajamahendravaram
Date: 26-09-2025